తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
16 జూలై 2026
పేజీలు : 8
Follow :



# ఎండుతున్న దుక్కులు..

**ముస్తాబాద్ జూలై 15 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎండుతున్న దుక్కులు, ఆరుతున్న నాటు మడులు మొలకెత్తని పత్తి విత్తనాలు మళ్లీ విత్తుతున్న రైతులు పెరుగుతున్న పెట్టుబడి అప్పుల పాల్ ఐతమేమో అని రైతులు తలలు పట్టుకుంటున్నారు. వర్షం రాకకై నింగేసి ఆశగా అన్నదాత ఎదురుచూపు దానికి తోడు సమయపాలన లేని వ్యవసాయ కరెంటు సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కరెంటు కోసం ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు వచ్చేపోయే కరెంటు వల్ల మూటలు కాలిపోతున్న పట్టించుకునేది ఎవరు. ఎల్నినో ప్రభావం వల్ల గ్రామాలలో రైతులు తల్లడిల్లి పోతుంది. వర్షం చుక్క కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు. ప్రస్తుతం సాగు రానున్న తాగునీటి సమస్య భూగర్భ జలాల పెరుగుదల కోసం ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని రైతుల ప్రజల డిమాండ్



## ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు
# సమీపించిన గడువు
### త్వరితగతిన ఫారంలను బీ.ఏల్.ఓలకు అందజేయాలి
### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15 జనంసాక్షి :**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఓటర్లు త్వరితగతిన తమ ఫారంను బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వివరాలను డిజిటలైజ్ చేయాల్సి ఉందన్నారు. అంతేకాకుండా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్/డిలీటెడ్ (ఏ.ఎస్.డీ)ఓటర్ల జాబితాను సైతం రూపొందించాల్సి ఉన్నందున చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఎన్యూమరేషన్ ఫారాలను బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు ఫారం అందజేసే విషయంలో తాత్సారం చేయవద్దని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని తెలిపారు. మిగతా 2లో

# ఐఐఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి కలెక్టర్ చేయూత..
### రెడ్ క్రాస్ ద్వారా రూ.5 వేల ఆర్థిక సాయం

**కామారెడ్డి, ప్రతినిధిజూలై 15(జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నక్షత్ర బాసర ఐఐఐటీలో సీటు సాధించి ప్రతిభ చాటుకుంది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో ఉన్నత విద్యను కొనసాగించేందుకు సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను ఆమె విన్నవించింది. విద్యార్థిని పరిస్థితిని సానుకూలంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని నక్షత్రకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎన్.వై. గిరి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఎం. రాజన్న, అంకన్నగారి నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థినిని అభినందించి, ఆమె భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.



# జూదరుల పై పోలీసుల ఉక్కుపాదం
### గంగాధర ఎల్లమ్మ తొవ్వ వద్ద జూద స్థావరం పై
### దాడి రూ.52,380 నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం



**కరీంనగర్ బ్యూరో, జులై 15 (జనంసాక్షి) :**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గంగాధర మండలం ఎల్లమ్మ తొవ్వ ప్రాంతంలో జూదం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 52,380 నగదుతో పాటు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని సీపీ తెలిపారు.

**అరెస్టైన నిందితుల వివరాలు:**
గంగాధర కు చెందిన లింగాల రాజు (35), తండ్రి నర్సయ్య, బొంగోని సంతోష్ (43), తండ్రి ఎల్లయ్య, పుల్లెల సంతోష్ (38), తండ్రి మల్లయ్య, కొత్తపల్లికి చెందిన బండారి భరత్ (30), తండ్రి రవీం దర్, కొడూరి గంగరాజు (36), తండ్రి మల్లయ్య, నారాయణపూర్ చెందిన ఎనుగుల రాజమల్లు (43), తండ్రి ఇలయ్య, కురుమ, నిందితులపై తెలంగాణ గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**దాడి నిర్వహించిన పోలీసు బృందం**
ఈ దాడిని ఆర్ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుళ్లు వెంకట్, తిరుపతి, రాజయ్య సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జూదం, పేకాట, ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఇదే తరహా కఠిన చర్యలు కొనసాగుతాయని సీపీ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## మేర యువ భారత్ లో యువ వాలంటీర్ నియామకాలకు దరఖాస్తు ఆహ్వానం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15: జనం సాక్షి** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (మై భారత్), మేరా యువ భారత్ నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల నిర్మాణం కోసం యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు ఆహ్వానించడం అయినది. ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల మేరా యువ భారత్ అధికారి బి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడం ప్రతి గ్రామంలో యువజన సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, యువతకు సామాజిక సేవ వైపు తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. అర్హత వయసు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. విద్య అర్హత కనీసం పదో తరగతి ఉత్తీర్ణత నిజామాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలి సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉండాలి. దరఖాస్తు విధానం ఆసక్తిగల అభ్యర్థులు మై భారత్ అధికారిక పోర్టల్ https://mybharat.gov.in/pages/ny_corps_gj కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ దరఖాస్తును సమర్పించాలని ఇందులో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. చివరి తేదీ ఈ నెల 20 -07-2026 ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం 5000 రూపాయలు , రెండు సంవత్సరాల కాలం పాటు, ప్రతి మండలానికి ఇద్దరు యువ వాలెంటర్ లు అవసరం ఎంపిక విధానం ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. శిక్షణ మరియు సర్టిఫికెట్ అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు మేరా



యువభారత్ నిజామాబాద్ కార్యాలయం ఫోన్ నెంబర్ 7780338076 సంప్రదించాలని తెలిపారు.

## ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు

# సమీపించిన గడువు

### త్వరితగతిన ఫారంలను బీ.ఏల్.ఓలకు అందజేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఒకవేళ ఎవరికైనా గత 2002 ఎస్ఐఆర్ వివరాలు తెలియకపోతే సర్కిల్ వారీగా నెలకొల్పిన హెల్ప్ డెస్క్ ను, లేదా బీఎల్ఓ లను సంప్రదించాలని సూచించారు. అయినప్పటికీ వివరాలు తెలియని పక్షంలో ప్రస్తుత ఓటరు జాబితా వివరాలు పొందుపరచి ఫారం సమర్పించవచ్చని అన్నారు. అలాంటి వారి పేరు కూడా ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చబడుతుందని తెలిపారు. వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈ.ఆర్.ఓ) నోటీసు జారీ చేసే హియరింగ్ కు పిలుస్తారని, ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒక దానిని చూపిస్తే ఓటరు తుది జాబితాలో పేరు చేరుస్తారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించేలా చొరవ చూపాలన్నారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించి, వాటిపై బీ.ఎల్.ఏల సంతకాలు తీసుకోవాలన్నారు.

## దళిత మాదిగలకు న్యాయం చేయాలని ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి

**ఇందల్వాయి, జూలై 15 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారం గ్రామంలో సామాజిక బహిష్కరణకు గురయ్యామంటూ దళిత మాదిగలు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ గౌరవ సభ్యుడు రాంబాబు నాయక్తో కలిసి గన్నారం గ్రామాన్ని సందర్శించి, సామాజిక బహిష్కరణకు సంబంధించిన ఆరోపణలపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. బాధితులతో, గ్రామస్థులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషన్ చైర్మన్, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ (యూటీ), ఏసీపీ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ), జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీట???ఓ), గన్నారం సర్పంచ్ సుజాత శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి శ్వేతతో పాటు సంబంధిత శాఖల అధికారులు



పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని

## ఇద్దరు యువకుల మృతి

నిజాంసాగర్ **జూలై 15: జనం సాక్షి**

మండలం గోర్గల్ గ్రామానికి చెందిన జంజూరు దినేష్ (25), జంజూరు రమేష్ (27) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 15న తమ బంధువు జంజూరి శివయ్య దశదినకర్మ కోసం అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు ఇద్దరూ రమేష్ బైక్‌పై గోర్గల్ నుంచి పిట్లంకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వడ్డేపల్లి గ్రామ శివారులోని ఎల్లారెడ్డి?పిట్లం రహదారిపై మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న జంజూరు దినేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న జంజూరు రమేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు జంజూరు దినేష్ తండ్రి జంజూరి దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషయాన్ని నిజాంసాగర్ ఎస్సై జె. శివకుమార్ తెలిపారు.

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

## సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని ఆర్ఎఫ్‌సీఎల్ రోడ్, శాంతినగర్‌లోని తెలంగాణ మైనారిటీస్



రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (రామగుండం బాయ్స్?1)ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసి, అనంతరం వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యే, “మధ్యాహ్న భోజనం బాగుందా? మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిర్భయంగా తెలియజేయండి. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం” అని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాలలోని తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల తదితర మౌలిక వసతులను పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## అడ్మిషన్ అయిన ప్రతి విద్యార్థి యు డైస్ పూర్తి చేయండి

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15 జనంసాక్షి :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల లో చేరిన ప్రతి విద్యార్థి, విద్యార్థినుల వివరాలను యు డైస్ ద్వారా కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవి కుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ అడ్మిషన్లను మరిన్ని పెంచేందుకు ప్రిన్సిపల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని ఆదేశించారు. 10వ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరేలా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి అధ్యాపకులు వెళ్ళి అడ్మిషన్ లను పెంచాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ వెంటనే పూర్తి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ఇంకా అవసరమైతే పాఠ్యపుస్తకాలను తెప్పించేందుకు ఇంటర్ బోర్డు ద్వారా ప్రయత్నం చేస్తామని ఇంకా అవసరమైన కళాశాలల ప్రిన్సిపాల్ లు వెంటనే ఇండెంట్ పంపాలని అన్నారు. అలాగే కళాశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, విద్యార్థిని విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందు కు ప్రిన్సిపాల్ లు కృషి చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ తో సహా అధ్యాపకులందరూ సమయపాలన పాటించాలని, విద్యార్థినీ విద్యార్థులు కూడా సమయానికి



కళాశాలకు రప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ అధికారి అన్నారు. అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులు ఉండేలా ఇంటర్ బోర్డు తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఎక్కడైతే అధ్యాపకుల కొరత ఉందో వెంటనే వివరాలు పంపితే గెస్ట్ లెక్చరర్లను నియమించెందుకు కృషి జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# భీంగల్ అభివృద్ధి పనులు వేగవంతం

## త్వరలో కీలక ప్రాజెక్టులకు శ్రీకారం: కన్నె సురేందర్



భీంగల్ (జనంసాక్షి): భీంగల్ పట్టణ అభివృద్ధి పనులపై మాజీ మున్సిపల్ చైర్మన్ కన్నె సురేందర్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రూ.3 కోట్ల బిల్లు ఇప్పటికే విడుదలైందని, రూ.4 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల కోసం మంత్రులు దామోదర్ రాజనర్సింహ, భట్టి విక్రమార్కతో చర్చించగా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నూతన ఎంఆర్ఓ కార్యాలయ భవనం నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని, త్వరలోనే అనుమతులు వచ్చే అవకాశం ఉందన్నారు. పట్టణంలో రూ.8 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టగా, రూ.15 కోట్లతో సుందరీకరణ పనులకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే ఇంటిగ్రేటెడ్ వ్యవసాయ మార్కెట్ యార్డు పనులు, లింబాద్రిగుట్టలో రూ.4 కోట్లతో హరిత హోటల్ నిర్మాణం కూడా త్వరలో ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జె.జె. నర్సయ్య మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారాలను మానుకోవాలని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గండి మాసానిపేట్ లో నూతన బోరు బావి

○ మోటార్ స్టార్టర్ అందజేత

ఎల్లారెడ్డి జూలై 14 జనంసాక్షి : ఎల్లారెడ్డి మున్సిపల్ 5వ వార్డు గండిమాసానిపేట్ గ్రామంలో మంచినీటి కొరత ఉందని గ్రామస్తులు ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ కు విన్నవించారు.సమస్య తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో నూతన బోరు బావి వేయించి అదేవిధంగా మోటార్ స్టార్టర్ ను కూడా అందజేసి గ్రామస్తులకు మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు.దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కమిషనర్ జగ్జీవన్, వార్డు కౌన్సిలర్ అట్కరి చంద్రయ్య ఇతర వార్డుల కౌన్సిలర్లు,కోఆప్షన్ మెంబర్స్ అబ్దుల్ వహీద్, వసీం, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ వెంకటేశం, ముకీద్, సతీష్, శివరాములు, జంగ శంకర్, పుట్ల రాములు, కుచలకంటి శంకర్, సాయిగౌడ్, నరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మెండోర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సన్మానం

భీంగల్ రూరల్,జూలై 15 (జనంసాక్షి) భీంగల్ మండలం,మెండోర గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అత్యధిక విద్యార్థులు చేరేల కృషి చేసి, అక్కడ విద్యార్థులకు ఉత్తమ విద్య అందిస్తున్నందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తెన్న గారికి బోధన్ శాసనసభ్యుడు,మాజీ మంత్రి ఖ.సుదర్శన్ రెడ్డి సన్మానం చేయడం జరిగింది.మెండోర ప్రభుత్వ పాఠశాల విద్యకు మారుపేరుగా నిలిచేల కృషి చేస్తున్నందుకు పాఠశాల బృందానికి మెండోర గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు,గ్రామ కమిటీ,గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ, ఊఓ ముత్తెన్న గారికి శుభాకాంక్షలు తెలియచేశారు.



## తూంపల్లిలో రూ.5 లక్షలతో

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

సిరికొండ, జూలై 15 (జనంసాక్షి): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని తూంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.) నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా తూంపల్లి ఉప సర్పంచ్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో బురద సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు. గ్రామాభివృద్ధికి భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరుతూ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుక రాజేందర్, ఏఈ క్రాంతి, వార్డు సభ్యులు రవి, కళ, సౌందర్య, గ్రామ శాఖ అధ్యక్షులు తెల్ల లక్ష్మణ్, దేవరాజ్, బుచ్చన్న, ప్రశాంత్, లక్షపతి, కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీ కార్గో పార్శిల్ సేవల్లో 50% శాతం తగ్గింపు

### మిగిలిపోయిన వస్తువులకు వేలంపాట



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15 జనంసాక్షి ప్రయాణికులకు వినియోగదారులకు ముఖ్య గమనిక నిజామాబాద్ -1 డిపో కార్గో , పార్సిల్ కు సంబందించిన (UNCLAIMED-PARCELS) మిగిలిపోయినా వస్తువులను శుక్రవారం రోజున కార్గో కార్యాలయం ముందు (బస్ స్టాండ్) మధ్యాహ్నం 03-00 గంటలకు వేలం వేయబడుని డిపో మేనేజర్ వన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగలరని కోరారు.



## కొండాపూర్‌లో మృతుల కుటుంబాలను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి

సిరికొండ, జూలై 15 (జనంసాక్షి): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సిరికొండ మండలంలోని ఉమ్మడి కొండాపూర్ గ్రామంలో ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన పలువురు బాధితులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పు పలికారు.ముందుగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సర్పంచ్ తండాకు చెందిన భీమా నాయక్ కుటుంబాన్ని సందర్శించి, ఆయన కుమారులు లింబ నాయక్, రాంజీ నాయక్‌లను పరామర్శించారు. అనంతరం కొండాపూర్ మాజీ సర్పంచ్ గౌసుద్దీన్ తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. అలాగే ఇటీవల మృతి చెందిన శివయ్య కుటుంబాన్ని కూడా పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసల మహేందర్, కొండాపూర్ సర్పంచ్ నేరేటి మానస శ్రీధర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, గడ్డమీద తండా సర్పంచ్ కేతావత్ రామ్ సింగ్, వర్జన్ తండా సర్పంచ్ బాణావత్ మోజీరావ్, యువ నాయకులు కిషోర్ గౌడ్, ఆకుల జగన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మలావత్ సంతోష్, మాజీ ఎంపీటీసీ నౌసిలాల్, సిరికొండ బంజారా కమిటీ అధ్యక్షుడు పాకాల రూప్ సింగ్, తోయేటి వినోద్, తుంపల్లి డిప్యూటీ సర్పంచ్ శ్రీకాంత్, సంతోష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరాహార దీక్షకు ముందే ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గృహ నిర్బంధం

○ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే శాంతియుత నిరాహార దీక్ష

○ పోలీసుల గృహ నిర్బంధం అప్రజాస్వామికం

○ భీంగల్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అడిగితే అరెస్టులు చేస్తారా

○ భీంగల్ లో రాత్రికి రాత్రే దీక్షా శిబిరం కూల్చివేత

○ బీఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్టుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం



భీంగల్ టౌన్,జూలై 15 (జనంసాక్షి): భీంగల్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఒకరోజు శాంతియుత నిరాహార దీక్షకు ముందే బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహింసా మార్గంలో దీక్ష చేపడితే ప్రభుత్వం పోలీసులతో అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని ఆయన విమర్శించారు.భీంగల్ 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ పూర్తి, మూతపడిన బస్ డిపో పునఃప్రారంభం, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన ఇంటిని పోలీసులు చుట్టుముట్టి బయటకు వెళ్లకుండా నిర్బంధించారని, బీఆర్ఎస్ కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడంతో పాటు భీంగల్‌లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని తొలగించారని ఆరోపించారు.తనను గృహ నిర్బంధం చేసినా, పోలీస్ స్టేషన్‌కు తరలించినా, జైలుకు పంపినా నిరాహార దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేసిన వేముల ప్రశాంత్ రెడ్డి, ఈ పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి,జూలై 15(జనంసాక్షి) :**
ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న పెద్దపల్లి జిల్లా యువతకు నిర్వహించనున్న "పోలీస్ యువశక్తి" ఉచిత శిక్షణ ఎంపిక కార్యక్రమం పోస్టర్‌ను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న పెద్దపల్లి జిల్లా యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర పోలీస్ నియామకాల్లో జిల్లా నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు విజయాలు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉచిత శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను జూలై 19 (ఆదివారం) ఉదయం 6 గంటలకు గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (సీఈఆర్ క్లబ్)లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముందుగా ఫిజికల్ టెస్ట్, అనంతరం రాత పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.పురుష అభ్యర్థులకు 1,600 మీటర్ల పరుగు, మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ అవకాశం పెద్దపల్లి జిల్లా అభ్యర్థులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని,ఆసక్తి గల అభ్యర్థులు జూలై 17, 2026లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.మరిన్ని వివరాలకు 8333044460, 9949725997, 8106807784, 9573688952 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**◆ జూలై 19న పోలీస్ యువశక్తి ఉచిత శిక్షణ ఎంపిక ప్రక్రియ**
**◆ పెద్దపల్లి జిల్లా అభ్యర్థులకు మాత్రమే అవకాశం**

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సందర్శించిన డిప్యూటీ తహసీల్దార్

**సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) :**
మండలం లోని ఐతరాజుపల్లి గ్రామం లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లో భాగంగా ఓటర్ సర్వే ప్రక్రియను సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ డిప్యూటీ తహసీల్దార్ శంకర్ కలిసి గ్రామపంచాయతి లో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సందర్శించారు.ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని తప్పుడు ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సర్వే లో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా గడువు లోగా పూర్తి చేయాలని బీఎల్ ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి,పంచాయతీ సెక్రటరీ భాస్కర్ రెడ్డి , జి పి ఓ సృజన,బిఎల్ ఓ లు శ్రీలత,మాధవి,ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

సుల్తానాబాద్,15(జనంసాక్షి) : ప్రస్తుత వానాకాలం 2026 సీజన్లో ఎల్ నినో దుష్ప్రభావాలపై మండలంలోని గ్రామపంచాయతీల వారిగా నేటి నుంచి వ్యవసాయ శాఖ వారిచే రైతులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ని పైడితల్లి తెలిపారు. రైతులు తప్పక హాజరై వ్యవసాయం పై ఎల్నినో ప్రభావం వ్యవసాయంలో పాటించవలసిన సూచనలను తెలుసుకోవాలని సూచించారు.కోరడమైనది.గత సోమవారం నాడు ఇక్రిశాట్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది వ్యవసాయ శాస్త్రవేత్తలతో జరిగిన సమీక్షా సమావేశం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చే వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ విద్యుత్ శాఖ వారితో జరిగిన సమావేశం ఆధారంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా భూగర్భ జలాలు తగ్గుతుండడం వలన వ్యవసాయానికి సరిపడా ముఖ్యంగా వరికి సరిపడా నీరు అందే పరిస్థితి లేనందున రైతులు తక్కువ నీటి తడులతో పండే ఆరుతడి పంటలైన ఆయిల్ పామ్, అపరాలు,చిరుధాన్యాలు కూరగాయల పై దృష్టి సారించాలని కోరారు.



# లచ్చయ్య జ్ఞాపకార్థం మొక్కలు నాటే కార్యక్రమం

**సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) :**
మండలంలోని,నారాయణపూర్ గ్రామములో ఇటీవల మృతి చెందిన సందినేని లచ్చయ్య జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో సర్పంచ్ గుడుగుల సతీష్, మొక్కను నాటించారు.వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ సతీష్ పలు సూచనలు చేశారు. ఈ మొక్క మీ నాన్నతో సమానం ,దీనిని జాగ్రత్తగా పెంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ 6,వ వార్డు సభ్యులు మండల సదానందం, 3వ వార్డు సభ్యులు గాజుల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ కుడుదల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆర్ కృష్ణయ్య తో సత్యగ్రహ దీక్షలో పాల్గొన్న బీసీ నేత తాళ్లపల్లి మనోజ్ గౌడ్

**సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) :**
రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బిసి జాతీయ ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య చేస్తున్నటువంటి సత్యాగ్రహ దీక్షలో, పెద్దపెల్లి బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని మనోజ్ గౌడ్ హెచ్చరించారు. మనోజ్ గౌడ్ వెంట కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

**- అభినందించిన ప్రిన్సిపల్ సీజ్జు ఎస్ నాయర్**

**సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) :**
ఆదివారం సుల్తానాబాద్ లో పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా,అందులో,అండర్ 16 బాలబాలికల విభాగంలో 1 కిలోమీటర్ల పరుగుపందంలో కె యశ్వంత్,ఎ వైశాలి రెండవ స్థానం,రెండు కిలో మీటర్ల పరుగులో టి.సాయి విష్ణు,పి ఆరాధ్య,రెండవ స్థానం,అండర్ 14 విభాగంలో 600 మీటర్ల పరుగులో ,మొదటి స్థానం ,లికె. వినూత్న,రెండవ స్థానం జి చరిత సాధించారు..వీరు నెల 18 వ తేదీన మెదక్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పెద్దపల్లి అథ్లెటిక్స్ సెక్రటరీ కె గట్టయ్య తెలిపారు వీరిని కేరళ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్,వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్,రాజయ్య, కిరణ్,పిటీలు అజయ్,రాజు ఉపాధ్యాయులు అభినందించారు.

# కలుషిత నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని, 15వ వార్డులోని బస్టాండ్ వెనకాల మున్సిపల్ మంచినీరు, డ్రైనేజ్ నీళ్ల తో కలుషితమై నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 15,వకౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ తో కలిసి పైప్లైన్ ఇతర చోటుకు వేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్,సిబ్బందికి సూచించారు. కౌన్సిలర్ వర ప్రదీప్ 15వ వార్డ్ లోని అపార్ట్మెంట్ దగ్గర జెసిబి తో కచ్చా కాలువలు నా పేరు రాసి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓ రైస్ మిల్ యజమాని పై జారీ చేసిన పీడీ ఉత్తర్వులకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

**పెద్దపల్లి,జూలై 15(జనంసాక్షి) :**
ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లై ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్--1980 ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ రైస్ మిల్ యజమాని పై జారీ చేసిన నిరోధాత్మక నిర్బంధ (పీడీ) ఉత్తర్వులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ మేరకు సాధారణ పరిపాలన (ప్రత్యేక శాంతిభద్రతలు) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.1013, తేదీ: 13-07-2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.రామగుండం పోలీస్ కమిషనర్ 06-07-2026న జారీ చేసిన పీడీ ఉత్తర్వులను చట్టబద్ధంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం వాటికి అధికారికంగా ఆమోదం తెలిపింది. దీంతో సదరు వ్యక్తిపై పై అమలులో ఉన్న నిరోధాత్మక నిర్బంధ ఉత్తర్వులు కొనసాగనున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు,పేద ప్రజలకు చేరేలా చూడడం,ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడడం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు.ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ వనరులను అక్రమంగా మళ్లించడం, నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెటింగ్ చేయడం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడం, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అక్రమ కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్న వారందరినీ గుర్తించి, చట్ట పరిధిలో అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టాన్ని కూడా అమలు చేస్తామని తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాల అక్రమాలపై కఠిన చర్యల్లో భాగంగా ఇప్పటికే పీడీ చట్టాన్ని అమలు చేశామని పేర్కొన్నారు.ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా వ్యవహరించి పేద ప్రజల హక్కులకు భంగం కలిగించే, ప్రజల సంక్షేమాన్ని దెబ్బతీసే, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే,అక్రమ లాభాల కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలు,వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# కొలువుల కొట్లాట మహాధర్నాకు కరీంనగర్ నుంచి భారీగా తరలిన సీపీఎం శ్రేణులు

## పార్టీ జెండా ఊపి బృందాన్ని ప్రారంభించిన జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్, జూలై 15, ( జనంసాక్షి)**
సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన "కొలువుల కొట్లాట" మహాధర్నాకు కరీంనగర్ జిల్లా నుంచి సీపీఎం శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పార్టీ జెండా ఊపి బృందాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ప్రయోజనాలను విస్మరిస్తూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం ప్రారంభమైందని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నెలకు రూ. 3,000 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు ఆ హామీల అమలులో ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న నిరుద్యోగులపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత సంవత్సరాల తరబడి



గ్రంథాలయాల్లో చదువుతూ, ఇళ్లు, పొలాలు, స్థలాలు తాకట్టు పెట్టి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, నోటిఫికేషన్లు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వయోపరిమితి దాటిపోతున్న అభ్యర్థుల పరిస్థితిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షలకు పైగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయడంతో పాటు, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులు, డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 మరియు ఇతర శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వరకు నిరుద్యోగులందరికీ నెలకు రూ. 5,000 నిరుద్యోగ భృతి చెల్లించాలని, వివాదాస్పద జీవోలను రద్దు చేసి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయడంతో పాటు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి. నరేష్ పటేల్, నాయకులు సురేష్, పుల్లెల మల్లయ్య, కే. అరవింద్, తిప్పారపు రోహిత్, ఆకాష్, రాజ్‌కుమార్, వినయ్, భూమేష్, సందేశ్, విష్ణు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి,జూలై 15(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని 35వ వార్డు అమర్ నగర్ పెర్కవాడలో జరుగుతున్న శానిటేషన్ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పరిశీలించారు ఈసందర్భంగా స్థానిక కౌన్సిలర్ మరియు నాయకులు చైర్మన్ ని శాలువాతో సన్మానించారు. చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉ ఎమ్మెల్యే విజ్జన్న 35 వార్డు అభివృద్ధికి 53.32 లక్షల రూపాయలు వెంచించడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అలాగే పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించే ఇంటి యజమానులు మున్సిపల్ నిబంధనల ప్రకారం రోడ్డుకు మీ యొక్క ఇంటి సెట్ బ్యాక్ ఉండే విధంగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిఒక్కరు సర్ ప్రోగ్రాంలో పాల్గొని మీయొక్క ఓటర్ నమోదు చేసుకొని బి ఎల్ వో మరియు మున్సిపల్ సిబ్బందికి సహకరించగలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉ ఎమ్మెల్యే



చింతకుంట విజయ రమణారావు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు కౌన్సిలర్లు మీ యొక్క వార్డుల్లో బి ఎల్ ఓ మరియు మీ యొక్క వార్డ్ ఆఫీసర్ల సహకారంతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేవానంది రమాదేవి టి పి ఓ నరేష్, టి పి ఎస్ వినయ్ వార్డ్ ఆఫీసర్లు,మహేష్, సమీర్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు,మెప్మా ఆర్పీ సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు ఎన్యుమరేషన్ మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా నమోదు చేయవచ్చు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,జూలై 15(జనంసాక్షి) :**
భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(సర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాల్లో ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేసే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సేవకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా స్వయంగా దరఖాస్తు చేయలేని వారు తమ సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ వో) సహాయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు ఓటర్స్ పోర్టల్ ద్వారా కూడా ఇంటి నుంచే స్వయంగా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం పోర్టల్‌లో మొబైల్ నంబర్ లేదా ఈపిఐసి నంబర్‌తో లాగిన్ అయి, స్పెషల్ ఇన్సెంటివ్ (సర్)-ఫిల్ ఇన్యుమరేషన్ ఫామ్ (ఇ ఎఫ్) ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, ఓటరు వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం 2002 ప్రత్యేక ఓటరు జాబితా (సర్)కు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ అసెంబ్లీ నియోజకవర్గం (ఏసీ), పార్ట్ నంబర్, సీరియల్ నంబర్ వివరాలను నమోదు చేయాలని, ఒకవేళ 2002లో ఓటరుగా లేకపోతే పోర్టల్‌లోని సర్చ్ యువర్ నేమ్ ఇన్ లిస్ట్ సర్ సదుపాయం ద్వారా తల్లిదండ్రులు లేదా అర్హత కలిగిన సమీప బంధువుల 2002 సర్ వివరాలను గుర్తించి నమోదు చేయవచ్చని వివరించారు. వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి అవసరమైతే సవరించాలని, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి



వివరాలను మరోసారి ధృవీకరించిన అనంతరం ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్లో ప్రక్రియ పూర్తయిన వెంటనే ఒక నెల అక నలెడ్జ్మెంట్ / రిఫరెన్స్ నంబర్ ను డౌన్‌లోడ్ చేసుకుని లేదా స్క్రీన్‌షాట్ రూపంలో భద్రపరచుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా ఎన్యుమరేషన్ ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ), ఎన్నికల అధికారులను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మంథనిలో అయ్యగారి చెరువు మట్టి అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలి

## - అక్రమ వెంచర్లలో డంప్ చేసిన మట్టిని స్వాధీనం చేసుకుని పేద రైతులకు అందించాలి

## - నాయకులు బూడిద గణేష్, గొర్రెంకల సురేష్ డిమాండ్

**మంథని, జూలై 15, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు సుందరీకరణ పనుల సందర్భంగా వెలికితీసిన మట్టిని అక్రమంగా వెంచర్లు, ఇటుక బట్టీలకు తరలిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ, చెరువు నుంచి జేసీబీల సహాయంతో వందలాది ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తూ సంబంధిత కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.
సామాన్య రైతులు తమ వ్యవసాయ భూములకు మట్టి కావాలని పలుమార్లు దరఖాస్తు చేసినా అనుమతులు ఇవ్వలేదని, అదే సమయంలో భారీ ఎత్తున అక్రమంగా మట్టిని వెంచర్లకు తరలించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూముల పేరుతో అక్రమ వెంచర్లలో డంప్ చేసిన మట్టి కుప్పలను అధికారులు వెంటనే స్వాధీనం చేసుకుని, ఆ మట్టిని పేద రైతుల పొలాలకు ఉచితంగా తరలించి అందించాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ మట్టి తరలింపుపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలి

**పెద్దపల్లి,జూలై 15 (జనంసాక్షి) :**
జిల్లాలో చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శ కంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.



అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,భూ రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా భూ రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి విద్యార్థి చదవగలిగే స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లలో ఎల్లప్పుడూ నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీ సర్వే సోమేశ్వర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.



# ఆరుతడి పంటలపై అవగాహన

చొప్పదండి, జూలై 15( జనంసాక్షి): మండలంలోని కొలిమికుంట, చిట్యాల పెల్లి ,దేశాయిపేట ,రుక్మాపూర్ గ్రామాలలో ఆరుతడి పంటలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు నిర్వహించిన సమావేశానికి ఏడిఏ ప్రియదర్శిని హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎలినో ప్రభావం వలన మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినదని నీటి లభ్యత సరిపడా చూస్కుని వరి నాట్లు వేసుకోవాలని సూచించారు. నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు పెసర,కంది, మొక్కజొన్న , కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు ప్రత్యామ్నయంగా వేసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి పంట జూలై 20వ తేదీ వరకు, పెసర జూలై 31 వరకు, కంది ఆగస్ట్ వరకు పంట వేసుకునే వెసులుబాటు ఉందని రైతులు అప్రమత్తంగా ఉండి ఆరుతడి పంటలు వేసుకుని లాభం పొందవచ్చని అన్నారు. బిందు, తుంపర సేద్యం ద్వార నీటిని సమర్ధవంతంగా వాడుకోవాలని చెప్పారు.సమావేశంలో వ్యవసాయ అధికారి మమత , సర్పంచ్ లు చొక్కల్ల తిరుపతి, బద్దెనపల్లి లక్ష్మీ , కర్రె ప్రేమలత , తిరుమల, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే 'చలో ఏఎంఆర్' ఉద్యమం బీజేపీ హెచ్చరిక

మంథని ( జనంసాక్షి): తాడిచర్ల ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సంస్థ స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించకపోతే "చలో ఏఎంఆర్" పేరుతో భారీ ఉద్యమం చేపడతామని బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి హెచ్చరించారు. మంథనిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను కోల్పోయి సంస్థకు అప్పగించినప్పటికీ, వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆరోపించారు. డ్రైవర్, సూపర్వైజర్ వంటి సాధారణ ఉద్యోగాల కోసం పలుమార్లు కంపెనీ అధికారులను సంప్రదించినా స్పందన లేదని విమర్శించారు. కొద్దిమందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి, వారికి కూడా నెలకు రూ.13 వేల నుంచి రూ.14 వేల వరకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని, ఆ జీతాలతో కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందన్నారు. తాడిచర్ల ప్రాంతం బొగ్గు ఉత్పత్తికి కేంద్రంగా ఉన్నప్పటికీ, ఆ ప్రాంత అభివృద్ధిని ఏఎంఆర్ సంస్థ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సంస్థ తన విధానాన్ని మార్చుకుని స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, లేకపోతే నియోజకవర్గ యువతతో కలిసి "చలో ఏఎంఆర్" ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ఈ అంశాన్ని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తామని, స్థానికుల హక్కులు, ఉద్యోగాల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.





## ఈనెల 19న బోధన్ లో జగన్నాథ రథయాత్ర

### హాజరు కానున్న బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు

బోధన్, జూలై 15 (జనంసాక్షి) : బోధన్ పట్టణంలో ఈ నెల 19 వ తేదీన జగన్నాథ రథయాత్ర నిర్వహించడం జరుగుతుందని బోధన్ ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. బుధవారం బోధన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 19 వ తేదీన బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి అలివేలు మంగమ్మ ఆలయం నుండి రథయాత్ర ప్రారంభం అవుతుందని బోధన్ అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండు మీదుగా టీటీడీ కళ్యాణ మండపం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు రథయాత్రలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే 10 వేల కాజులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హాజరు కానున్నారని కావున భక్తులు, ప్రజలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ అశోకాత్మ నితాయ్ దాస్, శ్రీమాన్ కేశవ కరుణానిధి దాస్, శ్రీమాన్ నిత్యరూప నరహరి దాస్, కరుణ నాథ్ కృష్ణ దాస్, శివరామ్ ప్రభుజీ, చల్లా నాగేశ్వర్ రావ్ ప్రభుజి, గోవింద్ దాస్ ప్రభుజీ, రత్నమయి రాధిక మాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన



మల్యాల జూలై 15 (జనం సాక్షి) మండలంలోని నూకపెల్లి,మల్యాల,మద్దుట్ల గ్రామాలలో బుధవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డా.ఎ.విజయ్ భాస్కర్ పంటలలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.పత్తి,వరి నర్సరీ మరియు మొక్కజొన్న విత్తిన పొలాలలో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సందర్శనలు నిర్వహించారు.ఎల్ నినో ప్రభావము వర్షపాతం తక్కువగా ఉండడం వల్ల నీరు తక్కువగా అవసరం ఉండే ఆరుతడి, చిరుధాన్యాలు మరియు కూరగాయ పంటలు కూడా సాగు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో కె.చంద్ర దీపక్,ఏఈఓ శ్రీనివాస్, సర్పంచ్ యస్.తిరుపతి మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## పంట పొలంలో రైతు అనుమానాస్పద స్థితిలో మృతి

రుద్రంగి జూలై 15 (జనంసాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రానికి చెందిన బోయిని బక్కయ్య అనే రైతు పొలం పనుల నిమిత్తం వెళ్లి మృతి చెందాడు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించిమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## బదిలీ పై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం

రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గని నందు ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ రామగుండం-2 ఏరియా ఇంజినీర్ గా బదిలీ పై వెళ్తున్న యం.వి.ఎస్.ఎ.చంద్రశేఖర్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, వివిధ విభాగాల అధిపతులు బుధవారం జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు రాజా రెడ్డి, ఐలయ్య, రవి చరణ్, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, పాపయ్య , ఆసిఫ్ యాసిన్, వంశీధర్, ప్రవీణ్, మేఘన తదితరులు పాల్గొన్నారు.



## ఎడపల్లిలో అమ్మ సేవకు ఘన సన్మానం

ఎడపల్లి, జూలై 15 ( జనంసాక్షి ) : లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అద్వర్యంలో బుధవారం లయన్స్ కాశీనాథ్ వాగ్దేవి పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో స్వర్గీయ అమ్మకు సిబ్బంది చేసిన సేవలను గుర్తుంచుకొని సిబ్బందికి కొత్త బట్టలు మరియు బంగారం పెట్టారు. అనంతరం క్లబ్ సభ్యులు కాశినాథ్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, మెర్సీ, లయన్ జిఎల్టీ కో ఆర్డినేటర్ సూర్యనారాయణ, గంగారెడ్డి, శంకర్, ప్రకాష్, ఎడపల్లి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు .

## గంభీరావుపేట లో భూ భారతి చట్టం అవగాహన కోసం గ్రామసభ

గంభీరావుపేట జూలై 14(జనం సాక్షి); రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో భూ భారతి చట్టం అమలులో భాగంగా శ్రీనివాసపురం రెవిన్యూ శివారు భూముల రీ సర్వే ప్రక్రియ కోసం గ్రామ సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్డీవో శ్రీధర్ బాబు ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ పి శ్రీనివాస్ సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ వెంకట చారి తాహసిల్దార్ మారుతి రెడ్డి మండల సర్వేయర్ చంద్రమోహన్ హాజరు అయ్యారు ఈగ్రామ సభలో భూముల రీ సర్వే దాని ఆవశ్యకత గురించి రైతులకు వారు అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ ఉపసర్పంచ్ వినిల్ రెడ్డి వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు ఎగదండి స్వామి చిలుక ప్రశాంత్ గ్యార దేవరాజు దేవసాని కృష్ణ నరేష్ రైతులు పాల్గొన్నారు.





# ఆరుతడి పంటలపై అవగాహన

**చొప్పదండి, జూలై 15( జనంసాక్షి):**
మండలంలోని కొలిమికుంట, చిట్యాల పెల్లి ,దేశాయిపేట ,రుక్మాపూర్ గ్రామాలలో ఆరుతడి పంటలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు నిర్వహించిన సమావేశానికి ఏడిఏ ప్రియదర్శిని హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎలినో ప్రభావం వలన మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినదని నీటి లభ్యత సరిపడా చూస్కుని వరి నాట్లు వేసుకోవాలని సూచించారు. నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు పెసర,కంది, మొక్కజొన్న , కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు ప్రత్యామ్నయంగా వేసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి పంట జూలై 20వ తేదీ వరకు, పెసర జూలై 31 వరకు, కంది ఆగస్ట్ వరకు పంట వేసుకునే వెసులుబాటు ఉందని రైతులు అప్రమత్తంగా ఉండి ఆరుతడి పంటలు వేసుకుని లాభం పొందవచ్చని అన్నారు. బిందు, తుంపర సేద్యం ద్వార నీటిని సమర్ధవంతంగా వాడుకోవాలని చెప్పారు.సమావేశంలో వ్యవసాయ అధికారి మమత , సర్పంచ్ లు చొక్కల్ల తిరుపతి, బద్దెనపల్లి లక్ష్మీ , కర్రె ప్రేమలత , తిరుమల, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే 'చలో ఏఎంఆర్' ఉద్యమం: బీజేపీ హెచ్చరిక



**మంథని ( జనంసాక్షి):**
తాడిచర్ల ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సంస్థ స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించకపోతే "చలో ఏఎంఆర్" పేరుతో భారీ ఉద్యమం చేపడతామని బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి హెచ్చరించారు. మంథనిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను కోల్పోయి సంస్థకు అప్పగించినప్పటికీ, వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆరోపించారు. డ్రైవర్, సూపర్వైజర్ వంటి సాధారణ ఉద్యోగాల కోసం పలుమార్లు కంపెనీ అధికారులను సంప్రదించినా స్పందన లేదని విమర్శించారు. కొద్దిమందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి, వారికి కూడా నెలకు రూ.13 వేల నుంచి రూ.14 వేల వరకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని, ఆ జీతాలతో కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందన్నారు. తాడిచర్ల ప్రాంతం బొగ్గు ఉత్పత్తికి కేంద్రంగా ఉన్నప్పటికీ, ఆ ప్రాంత అభివృద్ధిని ఏఎంఆర్ సంస్థ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సంస్థ తన విధానాన్ని మార్చుకుని స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, లేకపోతే నియోజకవర్గ యువతతో కలిసి "చలో ఏఎంఆర్" ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ఈ అంశాన్ని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తామని, స్థానికుల హక్కులు, ఉద్యోగాల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ వంద శాతం నమోదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**○తప్పిదాలకు తావిస్తే ఓటు పోయే ప్రమాదం ○బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**





**బోధన్, జూలై 15 ( జనంసాక్షి ) :**
ఎస్ఐఆర్ ను వంద శాతం నమోదుకు అధికారులు, నాయకులు కృషి చేయాలని, తప్పిదాలకు తావిస్తే ఓటు పోయే ప్రమాదం ఉందని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఎస్ఐఆర్ పై అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో బోధన్ ఆర్డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పట్టణంలో చురుకుగా సాగుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అనుకున్న ఆశయం నెరవేరడం లేదన్నారు. బోగస్ ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ ఎంతగానో దోహద పడుతుందని, అందువల్ల అధి కారులు, నాయకులు పార్టీలకు అతీతంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వ హించాల న్నారు. అర్హులైన ఓట్లను తొలగించ కుండా, అనర్హుల ఓట్లు ఎట్టి పరిస్థితుల్లో తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. రెండు దగ్గర ఓట్లు ఉన్న వారిని ఎంతో తొలగించాలని, రెండు చోట్ల ఓటు ఉంటే బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో బోధన్ ఆర్డీవో విజయ కుమారి, మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ ఏసిపి శ్రీనివాస్, డిఎల్పిఒ నాగరాజు, బోధన్ మండల తహసీల్దార్ విఠల్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సిడిపిఒ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల - వేములవాడ ప్రధాన రహదారిపై బ్లాక్ స్పాట్స్ పరిశీలన



**రుద్రంగి జూలై 15 (జనంసాక్షి)**
జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఆధ్వర్యంలో కోరుట్ల – వేములవాడ ప్రధాన రహదారిపై ఉన్న ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) సంయుక్తంగా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి (డీ.టి.ఓ)డి. శ్రీనివాస్ గారు, ఆర్ & బి డిఈ శాంతయ్య గారు, ఆర్టీఏ సభ్యులు సంగీతం శ్రీనాథ్ గారు, ఆర్ & బి డిఈ వేములవాడ, రుద్రంగి మరియు చందుర్తి పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించి రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలు – సూచించిన చర్యలు రుద్రంగి చెక్ పోస్ట్ సమీపంలోని సెమీ సర్కిల్ మలుపు వాహనాల వేగ నియంత్రణ కోసం రోడ్డు హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, రంబుల్ ప్యాడ్స్, రోడ్ స్టడ్స్ ఏర్పాటు చేయాలి.నందివాగు సమీపంలోని చిన్న కల్వర్టు వద్ద: వాహనదారుల భద్రత కోసం క్రాష్ బారియర్లు ఏర్పాటు చేయాలి.రుద్రంగి ఇంద్ర చౌక్ (కోరుట్ల వైపు వెళ్లే రహదారి)అధిక వేగ నియంత్రణకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలి.నేవూరిపల్లె సమీపం: తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున రోడ్ స్టడ్స్, రంబుల్ ప్యాడ్స్ ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రతకు సంబంధించిన అన్ని మౌలిక సదుపాయాలను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులతో పాటు జిల్లా రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్ స్థానిక ఎస్సై మోతి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి.. రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: కాంగ్రెస్ నేతలు



**మెట్‌పల్లి, జూలై 15 (జనం సాక్షి):**
బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న రాజకీయ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికే కట్టుబడి పనిచేస్తోందని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి చౌకబారు రాజకీయాలకు పాల్పడటం సరికాదన్నారు.ఎల్‌నినో ప్రభావం తెలంగాణకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉందని, వర్షాభావ పరిస్థితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2023 నుంచి రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, గత రెండేళ్లలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసిందని తెలిపారు.యూరియా కొరత, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులకు సకాలంలో ఎరువులు అందేలా పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. రైతుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే వ్యవస్థను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి, వారి ఖాతాల్లో సకాలంలో చెల్లింపులు జమ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్, వంగ అశోక్ యాదవ్, మొగిలి రాజేందర్, సమీర్ సర్కార్, అన్వర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి:ఏఈఓ సతీష్ రెడ్డి



**హుజురాబాద్, జూలై 15 (జనంసాక్షి) :** హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పత్తి అనిత అధ్యక్షతన బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్సపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ రెడ్డి మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పెసర, మినుము, కంది, కూరగాయలు వంటి ఆరుతడి మరియు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. రైతులు వాతావరణ సూచనలను నిరంతరం గమనిస్తూ, వ్యవసాయ శాఖ అందిస్తున్న శాస్త్రీయ సలహాల మేరకు పంటల యాజమాన్యాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే రైతులు తమ సందేహాల నివృత్తి కోసం ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని వ్యవసాయ నిపుణుల సలహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ పత్తి అనిత మాట్లాడుతూ..ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిన ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ సాగు చేపట్టాలని కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచు కుని పంటల ఎంపిక చేసుకోవాలని, గ్రామంలోని రైతులందరూ శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజుల, గ్రామ ఉపసర్పంచ్ ఆవుల సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, కరోబార్ లింగయ్య, వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.



## ఉత్తమ పాత్రికేయ అవార్డు గ్రహీత బాశెట్టి హరీష్‌కు డా. రఘు చిట్నేని ఘన సన్మానం

**మెట్‌పల్లి, జూలై 15, (జనంసాక్షి)** ఇటీవల శ్రీకాళహస్తిలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ పాత్రికేయ అవార్డు అందుకున్న మెట్‌పల్లి పట్టణానికి చెందిన పాత్రికేయుడు బాశెట్టి హరీష్ను ప్రముఖ వైద్యుడు డా. రఘు చిట్నేని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా. రఘు చిట్నేని మాట్లాడుతూ, పాత్రికేయ వృత్తి అత్యంత సాహసోపేతమైనదని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఇలాంటి బాధ్యతాయుతమైన వృత్తిలో ఉత్తమ పాత్రికేయ అవార్డు అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు మరెన్నో అందుకుని, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని బాశెట్టి హరీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండ్ల రాజన్న. నల్లా వెంకటేష్. మేడిచెల్మల నాని. తదితరులు పాల్గొన్నారు.

# వానదేవుడ కరుణించవా అంటూ.. రైతుల కన్నీరు


- సినుకమ్మా, ఒక్కసారి వచ్చిపోవమ్మా...
- వర్షాల కోసం రైతన్న ఎదురుచూపులు..
- వరుణుడి కరుణ లేక ఆందోళనలో అన్నదాతలు -
- వర్షం కోసం వెయ్యి కండ్లతో రైతులు ఎదురుచూపు..
- తొలకరిని నమ్మి విత్తనాలు వేసిన రైతులు...
- పంటల సాగుల కోసం అప్పులు తెచ్చి మొక్కలకు ప్రాణం పోశారు..



**జనంసాక్షి రాయికల్ :** రాయికల్ మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణం గా రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొలకరిని నమ్మి విత్తనాలు వేసినా, సరైన సమయానికి వానలు పడక పంటలు ఎండుముఖం పట్టాయి.వర్షాలు కురుస్తాయనే ఆశతో విత్తనాలు నాటిన పత్తి మక్కా జొన్న వరి రైతులు వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కోసం వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ వానాకాలంలో ఆలస్యంగా రుతుపవనాలు రావడంతో అక్కడక్కడా వర్షాలు కురిసాయి.రైతులు దుక్కి దున్ని అచ్చు తోలి, పత్తి విత్తనాలు విత్తారు. అయితే మక్కా విత్తిన నాటి నుంచి నేటి వరకు వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు పొట్టిపోతున్నాయి. విత్తనాలు మొలకెత్తేందుకు నానా తంటాలు పడుతున్నారు.పంటల సాగుల కోసం అప్పులు తెచ్చి మొక్కలకు ప్రాణం పోశారు. ఆ మొక్కల ప్రాణం వర్షపు చినుకులతో చిగురించాలని ఆశగా వానదేవుడా కరుణించవా అంటూ రాయికల్ మండలంలోని గ్రామాల్లో గ్రామ దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేస్తూ ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు. కొందరు రైతులు పొలాల్లో మొలికెత్తిన మొక్కలను కాపాడుకునేందుకు డ్రిప్ స్పింగ్ ద్వారా సాగునీటి అందించి కాపాడుకునేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. రైతులందరూ ఆకాశం వైపు చూస్తూ వానమ్మ వానమ్మ ఒక్క సారైన వచ్చి పోయే వానమ్మ అంటూ కంట పడిన దేవుళ్లను మొక్కుతున్నారు. రైతుల మొరను విని వాన దేవుడు కరుణించవా అంటూ రైతులు ఆవేదనకు గురి అవుతున్నారు. సినుకమ్మా, ఒక్కసారి వచ్చిపోవమ్మా వర్షాల కోసం రైతన్న ఎదురుచూపులు

**వరుణుడి కరుణ లేక ఆందోళనలో అన్నదాతలు**

వానల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు - నీళ్లు లేక వరినాట్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదనకు గురిఅవుతున్నారు. వానాకాలం మొదలై రెండు నెలలు దాటింది. అయినా వరుణుడు కరుణించడం లేదు.




తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సరిపడా వానలు కురవడం లేదు. ఈ పాటికే సాగుపనులతో కళకళలాడాల్సిన పంటపొలాలు బోసిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులతో ఏం చేయాలో తెలియక అన్నదాత ఆవేదనలో మునిగిపోయాడు.జూన్ చివరి వారంలో అడపాదడపా కురిసిన వానలు సాగుపై అన్నదాతల్లో ఆశలు రేకేత్తించాయి. వరుణుడు కరుణిస్తాడని భావించారు. కానీ ఈ ఆశలను దెబ్బతీసింది. జులై ఆరంభం నుంచి ఆశించిన స్థాయిలో వానలు పడటం లేదు. కొన్ని చోట్ల భూగర్భజలాలు సైతం అడుగంటాయి. బావుల్లో నీరు తగ్గిపోయి వరినాట్లకు ఇబ్బందిగా మారుతోంది. సాయంత్రం వేళ ఆకాశం మబ్బులు పడుతుండటంతో వర్షం కురుస్తుందని ఎదురుచూస్తున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. "వర్షాలు లేక నార్లు, నారు మళ్లు కూడా ఎండిపోతున్నాయి. కానీ ఇప్పటికీ వాన మాత్రం జాడలేదు. కాలువ ఉంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికీ పంటల సాగు 30 శాతానికి దాటలేదు. అయితే సాగు ఆలస్యంతో ఆందోళన చెందుతున్నా రైతులు ఈ వర్షాభావ పరిస్థితుల్లో ఎండలు ఎక్కువ ఉండటం వల్ల నారుమళ్లు బతకడం కూడా కష్టమవుతుంది. గత సంవత్సరం ఈ సమయానికి నాట్లు వేయడం జరిగింది. భారీ వర్షాలు కురిస్తేనే వాగులు, చెరువులు, నదుల్లో నీరు చేరి భూగర్భజలాలు పెరుగుతాయి.లేని పక్షంలో నేలలో విత్తు మొలకెత్తినా ఎదుగుదల ఉండదు. రైతులు ఆందోళన చెందుతున్నారు.

## వర ప్రదీప్, విన్నుతన,కార్యక్రమానికి శ్రీకారం

సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) : ఏడవ వార్డు కౌన్సిలర్,ఉట్ల వర ప్రదీప్ విన్ను తన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎంఎల్ఏ విజ్జన్న సూచనలతో "ప్రజా బాగోగులు - ప్రజా సమస్యలు" కొత్త వినూత్న కార్యక్రమం బుధవారం 7వ వార్డులో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కొత్త కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటింటికి తిరిగి వార్డు ప్రజల బాగోగులను తెలుసుకోవడమే కాకుండా, ప్రభుత్వ ప్రజా పాలన సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో, వృద్ధులను,యువకులను, మహిళలను,ఆరోగ్య విషయాలతో పాటు, పిల్లల చదువులను, తుంబ ఆర్థిక స్థితి గతులను అడిగి,తెలుసుకున్నారు.అంతేకాకుండా,తాగునీరు ,పెన్షన్లు, వీధిలైట్లు,పారిశుద్ధ్య పనులు,వంటి సమస్యలను కూడా నేరుగా వార్డులో పర్యటించి పరిశీలించారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎంఎల్ఏ విజ్జన్న దృష్టికీ తీసుకువెళ్ళి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరప్రదీప్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ఏడవ వార్డులో మంచి స్పందన లభించినట్లు మన ప్రదీప్ తెలిపారు.

## బండారి మారుతిపై జారీ చేసిన పీడీ ఉత్తర్వులకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) : ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లై ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్--1980 ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బండారి మారుతి పై జారీ చేసిన నిరోధాత్మక నిర్బంధ (పీడీ) ఉత్తర్వులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ మేరకు సాధారణ పరిపాలన (ప్రత్యేక శాంతిభద్రతలు) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.1013, తేదీ: 13-07-2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.రామగుండం పోలీస్ కమిషనర్ 06-07-2026న జారీ చేసిన పీడీ ఉత్తర్వులను చట్టబద్ధంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం వాటికి అధికారికంగా ఆమోదం తెలిపింది. దీంతో బండారి మారుతిపై అమలులో ఉన్న నిరోధాత్మక నిర్బంధ ఉత్తర్వులు కొనసాగనున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు,పేద ప్రజలకు చేరేలా చూడడం,ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడడం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు.

### కిడ్నీ వ్యాధితో పోరాడుతున్న వెంకటేశ్‌కు

# దాతల సాయం కోసం కుటుంబం విజ్ఞప్తి



**ముస్తాబాద్, జూలై 15(జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కాటు వెంకటేశ్ తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని బేగంపేట వెల్‌నెస్ కిడ్నీ సెంటర్‌లో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయనకు డయాలసిస్ కొనసాగుతోంది.వెంకటేశ్ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. మూడేళ్ల క్రితం ఆయన భార్య వినోద క్యాన్సర్‌తో మృతి చెందగా, ప్రస్తుతం ముగ్గురు కుమార్తెల బాధ్యత ఆయనపైనే ఉంది. ఏడాది క్రితమే పెద్ద కుమార్తె వివాహం చేయడంతో పాటు, భార్య వైద్య చికిత్స కోసం కుటుంబం ఇప్పటికే తీవ్ర అప్పుల పాలైంది.ఇప్పటివరకు చికిత్సకు సుమారు రూ.2 లక్షలు ఖర్చు కాగా, పూర్తి చికిత్స కోసం మరో రూ.3 లక్షలు అవసరమని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి ప్రాణాలను కాపాడేందుకు దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఆర్థిక సహాయం చేయదలచిన వారు:ఫోన్‌పే నంబర్: 77319 31040ఖాతా పేరు: మామిండ్ల బిక్షపతికుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ, "ప్రతి చిన్న విరాళం వెంకటేశ్ ప్రాణాలను కాపాడడంలో, ఆ ముగ్గురు బాలికల భవిష్యత్తుకు అండగా నిలవడంలో ఎంతో ఉపయోగపడుతుంది" అని దాతలను కోరారు.


## గోవిందపురం గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ గ్రామ దేవతలకు జలాభిషేకం



**జమ్మికుంట, జులై 15 (జనంసాక్షి):** జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందపురం గ్రామంలో గ్రామస్తులు వర్షాలు కురవాలని పోచమ్మ తల్లి దేవాలయంలో నవగ్రహాలకు, గ్రామ దవతలకు జలాభిషేకం నిర్వహించారు.వరుణ దేవుడి కృపా కటాక్షం లేక రైతు సోదరులు అల్లాడుతున్న తరుణంలో వరుణదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ బుధవారం గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఇంటి నుండి బయలుదేరి నీళ్లు తీసుకుని వచ్చి గ్రామ దేవతలకు,నవగ్రహాలకు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుండి ప్రతి మహిళ నీటితో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గోదారి కోంరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆకాశం వైపు అన్నదాతల దిన చూపులు..

○ ముదురుతున్న నారుమళ్లు.. ○ నెర్రలు వారుతున్న పొలాలు..!




**చిగురుమామిడి జులై 15(జనంసాక్షి):** ఖరీఫ్ (వానకాలం) సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణం భిన్నంగా మారి,జూలై మాసంలోనూ భానుడు సెకండ్ సమ్మర్‌ను తలపిస్తూ మండిపోతున్నాడు.నైరుతి రుతుపవనాలు మొహం చాటేయడం,వర్షపాతంలో భారీ లోటు నమోదు కావడంతో మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలో వ్యవసాయ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.రుతుపవనాల రాకను నమ్మి,ఆరుద్ర కార్తెలోనే ఎంతో ఆశతో రైతులు వరి నారుమళ్లు పోసుకున్నారు.అయితే,పక్షం రోజులుగా వాన చుక్క లేకపోవడంతో ఆ నార్లు ఇప్పుడు ముదిరిపోతున్నాయి.కనీసం నారుమడి బతకడానికి కూడా నీళ్లు పెట్టే పరిస్థితి లేక పొలాలు నెర్రలు వారుతున్నాయి.ఒకపక్క భూగర్భ జలాలు అడుగంటడం, మరోపక్క జలాశయాలు వెలవెలబోతుండటంతో బోర్లు,బావులు ఉన్న రైతులు సైతం తమ నార్లను కాపాడుకోలేక రైతులు అల్లాడిపోతున్నారు.సాధారణంగా ఈ సమయానికి గ్రామీణ ప్రాంతాలు వరి నాట్లతో, ట్రాక్టర్ల దుక్కులతో కోలాహలంగా ఉండాలి.కానీ,ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాలు వెలవెలబోతున్నాయి. వర్షాలు మరింత ఆలస్యమైతే ముదిరిన నారు నాటడం వల్ల దిగుబడి తగ్గుతుందని, లేదా నారుమళ్లు పూర్తిగా ఎండిపోతే మళ్లీ పెట్టుబడి పెట్టి నారు పోయాల్సి వస్తుందని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని మాజీపాల కేంద్రం అధ్యక్షులు మంద భూమయ్య,దారవేణి సదానందం, దొంతరవేని సంపత్ లు కోరుతున్నారు.

# కాలం వల్ల వచ్చిన కరువు కాదు,కాంగ్రెస్ అసమర్ధ పాలన

○కాంగ్రెస్ పాలనలో మానేరు నది ఎడారిలా మారింది..

○పట్టణంలో వందల ఫీట్లు బోర్లు వేసిన నీళ్లు పడని పరిస్థితి..

○బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మానేరు నదిలో వాలీబాల్ ఆడి నిరసన..

○బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్..



**సిరిసిల్ల టౌన్ జులై 15 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాల కాలంలో సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని మానేరు నది ఎడారిలా మారిందని, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిబ్బంది హరీష్ అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో కాళేశ్వరం నుండి వచ్చిన నీళ్ల ద్వారా బ్యాక్ వాటర్ సిరిసిల్ల బ్రిడ్జి కింది దాకా ఉండి నిరంతరం నీటి ప్రవాహంతో ఒక జీవ నదిలా ఉండేదని, దానివల్ల సిరిసిల్ల ప్రజలకు త్రాగునీరూ అదేవిధంగా రైతులకు సాగునీరు పరిశ్రమలకు నీటి సరఫరా నిరంతరాయంగా ఉండేదన్నారు. మిడ్ మానేరులో పూర్తిస్థాయిలో నీరు ఉండడం వల్ల సిరిసిల్ల పట్టణంలోని భూగర్భ జలాల నీటిమట్టం పెరిగింది, కానీ ఈ కాంగ్రెస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టి కొన్ని వేల కోట్ల రూపాయల ఇసుకను అక్రమ మార్గంలో అమ్ముకుంటున్నారనిఅన్నారు. ప్రాణ హిత నదిలో నీటిమట్టం ఉన్నప్పటికీ నీటి నెత్తిపోయ కుండా మిడ్ మానేరును ఎండ పెట్టడంవల్ల మానేరు మొత్తం ఎడారిలా మారిపోయి సిరిసిల్ల పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు, రైతులకు సాగునీటి కష్టాలు, ఏర్పడ్డాయని వివరించారు.మొన్నటికి మొన్న కేటీఆర్, హరీష్ రావు, రైతులు చచ్చిపోతున్నారని, నీళ్లు ఇవ్వండి అంటే మీ రక్తం రైతుల పొలాల్లో చల్లుకోండి అంటూ ఒక సైకో లాగా మాట్లాడిన రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. కేటీఆర్ గారి పై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని ఇప్పటికైనా పంపులు ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేసి ప్రజల నీటి కష్టాలు తొలగించాలని బిఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచమల్లు మోహన్, గజభింకార్ చిరంజీవి, సోఫియన్, గడ్డం హరీష్, చిన్న వెంకటేష్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావోత్సవ వేడుకలు

### పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు




**కరీంనగర్ అర్బన్, జూలై 15 (జనంసాక్షి) :** స్థానిక కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో బుధవారం రోజు క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణ లో భాగంగా విద్యార్థులను ఆజాద్, బోస్, ఝాన్సీ, తిలక్ అనే నాలుగు గృహాలు గా విభజించి వాటికి హౌస్ మాస్టర్, కో హౌస్ మాస్టర్, కెప్టెన్, వైస్ కెప్టెన్లను నియమించి వారికి బ్యాడ్జీలను అందచేసి వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు హౌస్ ల వారిగా పోటీలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గృహాల వారిగా కవాతును నిర్వహించి, అతిథులకు గౌరవ వందనం చేశారు. హౌస్ మాస్టర్స్ గృహాల వారిగా పతాకాలను ఎగరవేసి, వారి బృందాన్ని పరిచయం చేశారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంసృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ... క్రీడాగృహాలు విద్యార్థుల మధ్యలో ఉన్నతమైన విలువలు, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, హౌస్ కన్వీనర్స్ విజయ్, యస్.రాజు, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, హౌస్ మాస్టర్లు, హౌస్ కెప్టెన్లు. పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక కేబుల్ ఆపరేటర్ ఆత్మహత్య..



**జమ్మికుంట, జూలై 15 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.రామ్మూర్తి మృతితో ఆయన భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. రామ్మూర్తి భౌతిక గాయాన్ని ఆయన స్వగ్రామమైన పెద్దపెల్లి జిల్లా కొలనూరు తరలించగా బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో తన చిన్న కూతురైన సాయి ప్రీతి తండ్రి చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.ఈ హృదయవిదారక దృశ్యం చూసిన బంధువులు,గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు.ఒక కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోగా ఈ ఘటన స్థానిక ప్రజలను కూడా తీవ్రంగా కలచివేసింది.

### త్వరలో అందుబాటులోకి

# రానున్న నూతన జిల్లా గ్రంథాలయ భవనం

### అత్యాధునిక హంగులతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీ

### చివరి దశ పనులను తనిఖీ చేసి పరిశీలించిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ బ్యూరో, జులై 15 (జనంసాక్షి) :** పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకుల సౌకర్యార్థం అత్యాధుని హంగులతో నిర్మాణం చేసిన డిజిటల్ గ్రంథాలయాన్ని త్వరగా వినియోగంలోకి తెస్తామని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మాణం చేసిన నూతన జిల్లా గ్రంథాలయ భవనాన్ని బుధవారం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. గ్రంథాలయ భవనంలోని చివరి దశ పనులతో పాటు పేయింటింగ్, రేయిలింగ్ ఇతర అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. గ్రంథాలయంలో కావల్సిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి చివరి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులు, పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైబ్రరీలో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. చదువుకోవడానికి అనుకూలంగా



ఉండేలా నాణ్యమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చివరి దశ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, డిజిటల్ లైబ్రరీని వీలైనంత త్వరగా ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ భవన ప్రారంభోత్సవానికి సంబంధించి తగిన ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మనస్తాపం.. వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ రూరల్, జూలై 15, ( జనంసాక్షి)**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనారోగ్యంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాహు రాజు (48), తండ్రి మోహన్, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన భార్య సాహు గీతాంజని పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం మృతదేహంపై పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## గ్రామపంచాయతీకి రెండున్నర గుంటల భూమి విరాళం



**జనంసాక్షి గంగాధర**

మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో మంచి నీళ్ల బావి కోసం గ్రామానికి చెందిన కంకణాల మల్లారెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి,రాంరెడ్డిలు గ్రామనీలో మంచినీటి కొరత ఉండడం వలన వారి యొక్క రెండున్నర గుంటల భూమిని మంగళవారం గ్రామ సర్పంచ్ మల్కాపురం రాజేశ్వరి-రాజేశంగౌడ్ ఉపసర్పంచ్ గుండ కనుకయ్య, వార్డు మెంబర్లు మరియు కుల పెద్దమనుషులు, గ్రామ ప్రజల సమక్ష్యం లో గ్రామపంచాయతీకి విరాళంగా ఇచ్చారు బావి పనులను తొందరలో ప్రారంభించి ఊరిలో నీటి సమస్య కొరత లేకుండా చేస్తానని సర్పంచ్ తెలిపారు.

## ఉద్యోగుల జీపీఎఫ్ లెడ్జర్లు వెంటనే అందుబాటులోకి తేవాలి: ఎస్టీయూ

**సిరిసిల్ల టౌన్, జూలై 15 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీపీఎఫ్ లెడ్జర్లను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రేవోజు సదానందం డిమాండ్ చేశారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2023 సంవత్సరం నుంచి ఉద్యోగుల వేతనాల నుంచి ప్రతి నెల జీపీఎఫ్ మినహాయింపులు జరుగుతున్నప్పటికీ, సంబంధిత లెడ్జర్లు జిల్లా పరిషత్ ద్వారా ఇప్పటికీ అందుబాటులోకి రాలేదని తెలిపారు. దీంతో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు, పార్ట్ ఫైనల్ కోసం దరఖాస్తు చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. లెడ్జర్లు అందుబాటులో లేకపోవడంతో, ప్రతి నెల జీపీఎఫ్ మినహాయింపులకు సంబంధించిన షెడ్యూళ్లను డీడీఓల ద్వారా దరఖాస్తులకు జత చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. లెడ్జర్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటే ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాలో జమ అయిన మొత్తాలు, మినహాయింపుల వివరాలు పారదర్శకంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న జీపీఎఫ్ బకాయిలకు సంబంధించి పార్ట్ ఫైనల్, ఫుల్ పేమెంట్ ఏ సంవత్సరం, ఏ నెల వరకు చెల్లించారనే వివరాలను జిల్లా పరిషత్ ఇప్పటివరకు వెల్లడించలేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీపీఎఫ్ లెడ్జర్లను తక్షణమే సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రతి నెల విడుదలయ్యే జీపీఎఫ్ బకాయిల పార్ట్ ఫైనల్, ఫుల్ పేమెంట్ వివరాలను కూడా పారదర్శకంగా వెల్లడించాలని జిల్లా పరిషత్‌ను కోరారు.



## ఎదురెదురుగా బైకులు ఢీ

### సర్పంచ్ తండాకు చెందిన వ్యక్తి మృతి

రుద్రంగి జూలై 15 (జనంసాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలోని సర్పంచ్ తండా గ్రామానికి చెందిన మాలోతు బాసు (50) బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందాడు. ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఈ ప్రమాదం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్పంచ్ తండాకు చెందిన మాలోతు బాసు బైక్ పై వెళుతుండగా, ఎదురుగా చింతామణి తండాకు చెందిన గుగులోతు రవి మద్యం మత్తులో బైక్ నడుపుతూ వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో మాలోతు బాసు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

**శంకరపట్నం జూలై 15 జనంసాక్షి:** ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ వానాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఈ పరిస్థితుల్లో రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ మేరకు మండలంలోని కన్నాపూర్, కాచాపూర్, ఇప్పలపల్లి, గొల్లపల్లి, తాడికల్, మెట్టుపల్లి గ్రామాల్లో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలైన పెసర, మినుము, వేరుశనగ, కంది, మొక్కజొన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులు పెట్టుబడి నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండి, నీటి వనరులు అందుబాటులో ఉన్నప్పుడే వరి సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. అలాగే పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, ఎరువుల యాజమాన్యం, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన సాగు జాగ్రత్తలు, తేమ సంరక్షణ పద్ధతులు, పంటల నిర్వహణపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) సునంద, స్రవంతి, తిరుపతి, రాజ్‌కుమార్, ఆరతి, కీర్తన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. సమావేశాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం సాధ్యం

◆సిరికొండ మండలంలో ముగిసిన మూడు రోజుల ఆయిల్ పామ్ అవగాహన సదస్సులు

➧ఎద్ద వాల్గొట్ రైతు వేదికలో చివరి రోజు కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన రైతులు






**సిరికొండ, జూలై 15 (జనంసాక్షి):**
సిరికొండ మండలంలో జూలై 13 నుంచి 15 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల ఆయిల్ పామ్ సాగు అవగాహన సదస్సులకు రైతుల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని వివిధ క్లస్టర్ రైతు వేదికల్లో నిర్వహించిన ఈ సదస్సుల చివరి రోజు పెద్ద వాల్గొట్ రైతు వేదికలో నిర్వహించగా, రైతులు భారీ సంఖ్యలో హాజరై ఆయిల్ పామ్ సాగు విధానాలపై అవగాహన పొందారు.
ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నర్సయ్య మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, పెరుగుతున్న సాగు వ్యయాలు, నీటి కొరత వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ వరి సాగుతో పాటు ఆయిల్ పామ్, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్క నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమై సుమారు 30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రాధాన్యత ఇస్తూ సబ్సిడీలు, నాణ్యమైన మొక్కలు, సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తోందని చెప్పారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు.అదేవిధంగా అరుతడి ప్రాంతాల్లో మొక్కజొన్న, కందులు, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. నేల పరీక్షలు చేయించుకుని పంటల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, చీడపీడల నివారణ వంటి అంశాల్లో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు.తహసీల్దార్ రవీంద్ర రావు మాట్లాడుతూ, వరి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తు చేశారు. వరి కొనుగోలు సమయంలో రవాణా సమస్యలు, తాలు (తేమ శాతం) పేరుతో జరిగే కోతలు, కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అలాంటి ఇబ్బందుల నుంచి రైతులు బయటపడేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆయిల్ పామ్, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేయడం ద్వారా రైతులు మార్కెటింగ్ సమస్యలు తగ్గించుకోవడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సాగులో మార్పులు చేసుకుంటూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీంద్ర రావు, మండల వ్యవసాయ అధికారి నర్సయ్య, పెద్ద వాల్గొట్ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ టి. రాము, కొండూరు సర్పంచ్ నర్మాల లత భాస్కర్, పోతునూర్ సర్పంచ్ మహిపాల్, సర్పల్లి తండా సర్పంచ్ చందర్, సొసైటీ చైర్మన్ గంగాధర్ చెల్లెం, సొసైటీ డైరెక్టర్లు చిన్నారెడ్డి,, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భీంగల్ అభివృద్ధికి రూ.28 కోట్లతో పనులు ప్రారంభించాం..

## అసత్య ప్రచారాలు మానుకోవాలి

### మానాల మోహన్ రెడ్డి

**కమ్మర్‌పల్లి, జూలై 15 (జనంసాక్షి):**
భీంగల్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే రూ. 28 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. కమ్మర్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంపై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 100 పడకల ఆసుపత్రి, సమీకృత వ్యవసాయ మార్కెట్, బస్ డిపో వంటి పనులకు గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలు జరిగినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు హడావుడిగా బస్ డిపో ఏర్పాటు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో భీంగల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొంటూ, ప్రజల్లో ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను చూసి అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని వేముల ప్రశాంత్ రెడ్డికి హితవు పలికారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ప్రారంభించిన అధికారులు

### నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో అవసరం: ఎస్సై

**పెద్ద కొడప్గల్ జూలై 15 (జనంసాక్షి):**
నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ తో కలిసి ప్రారంభించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రతి దుకాణం, ఇండ్ల వద్ద, కార్యాలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. సీసీ కెమెరా నిఘా ఉన్న ప్రాంతంలో సమస్యను త్వరగా పరిష్కరించవచ్చని, నేరాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారుతి రావ్, గ్రామస్తులు నారాయణరావ్, తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

**గోదావరిఖని, జనంసాక్షి:**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రైతులు, రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా, ఆత్మహత్యలకు ఉసిగొల్పేలా ఉన్నాయని ఆరోపిస్తూ రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కోరుకంటి చందర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)–2023లోని సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని కోరారు.
జూలై 11న హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో జరిగిన మీడియా సమావేశంలో సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని, రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని చందర్ పేర్కొన్నారు. రైతులు ఇప్పటికే కరవు, ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్న వేళ ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. సుప్రీంకోర్టు ద్వేషపూరిత ప్రసంగాలపై ఇచ్చిన తీర్పులను ప్రస్తావిస్తూ, చట్టం ముందు అందరూ సమానమేనని, ముఖ్యమంత్రి అయినా మినహాయింపు ఉండదని పేర్కొన్నారు. ఫిర్యాదుపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కార్యక్రమంలో మిర్యాల రాజిరెడ్డి, చెల్కలపల్లి శ్రీనివాస్, బొడ్డుపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### 28వ డివిజన్ లో పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15 జనంసాక్షి :**
స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 28వ డివిజన్లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరి శీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగి ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కావున ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తిచేసి సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలన్నారు. అనేకమందికి ఎనిమరేషన్ ఫామ్ నింపడంలో గందరగోళం ఏర్పడుతుందని, కావున ఓటర్లకు బిఎల్వోలు, పార్టీ బీఎల్ఎ లు సహకరించాలని సూచించారు. కార్పోరేటర్ల సైతం తమ పరిధిలోని ఓటర్లకు తగు సూచనలు చేస్తూ ఎన్యుమరేషన్ ఫామ్ లను నింపి తిరిగి ఇచ్చేలా చూడాలన్నారు.

**ఎస్ఐఆర్ గడువు పెంపు**

కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ గడుపును ఈ నెల 24 నుంచి ఆగస్టు 3వ తేదీకి పొడిగించిందని ఎమ్మెల్యే తెలిపారు. కావున నగరంలోని ఓటర్లందరూ గమనించి నిర్ణీత గడువులోపు ఎన్యుమరేషన్ పత్రాలను సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్కాయి మహేందర్, నాగోల్ల లక్ష్మినారాయణ, జ్యోతి మురళి, నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 11 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రింజా కోహిర్కర్ ముందు హాజరుపరుచగా 9 మందికి రూ. 15,500 ఫైన్ వేశారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు తెలిపారు.ఇద్దరు వ్యక్తులకు ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న ఒక వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. మరొకారు ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించాలని ట్రాఫిక్ సిఐ తెలిపారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించాలని పేర్కొన్నారు. సీఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడప రాదని, నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ తెలిపారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

## - బండి రాజశేఖర్ ఏబీవీపీ జిల్లా కన్వినర్

**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలల బంద్ విజయవంతం.ఈ ఈ సందర్భంగా ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వినర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని,కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని,కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని,అన్ని కళాశాల ప్రాంగణాలు,విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు.పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్ నాయకులు గణేష్, దినేష్,రిషిక్, రోహిత్,జస్వంత్,మారుతి,ప్రణీత్,తదితరులు పాల్గొన్నారు.






# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- 20 రోజుల్లో ప్రతి ఏఈఓ 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు కృషి చేయాలి**

**- తగ్గుతున్న భూగర్భ జలాల దృష్ట్యా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు చైతన్యపరచాలి**

**- ఆయిల్ పామ్ సాగు, పంటల ప్రణాళికపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :
జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచడంతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, పంటల ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాగు చేసిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం దిగుబడులు ఇవ్వడం ప్రారంభించాయని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతుండటంతో ఇతర రైతుల్లో కూడా ఈ పంటపై ఆసక్తి పెరుగుతోందన్నారు. గత 45 రోజుల్లోనే సుమారు 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తయ్యాయని, రైతుల ఆసక్తి మరింత పెరిగిన నేపథ్యంలో చిన్నపాటి ప్రోత్సాహం కల్పిస్తే జిల్లాకు నిర్దేశించిన 1,100 ఎకరాల లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని తెలిపారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వచ్చే 20 రోజుల్లో కనీసం 15 ఎకరాలను ఆయిల్ పామ్ సాగుకు మార్చేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి క్లస్టర్‌లో ఈ నెలాఖరులోగా కనీసం 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలోని 90 శాతం చెరువుల్లో 50 శాతం కన్నా తక్కువ నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలు సాగు చేసేలా నిరంతరం చైతన్యం కల్పించాలని ఆదేశించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు,విత్తన విక్రేతలు,ఆదర్శ రైతులు గ్రామస్థాయిలో రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.ఈ సమావేశంలో తిరుమల ఆయిల్ కంపెనీ సీఈవో కళ్యాణ్,నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,ఉద్యానవన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య సందర్భంగా వేణుగోపాల స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ

**సుల్తానాబాద్,జూలై 14(జనంసాక్షి) :**



శ్రీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రేమతో అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు పళ్ళ శరత్ తదితరులు మాట్లాడుతూ, ప్రతి అమావాస్య రోజున ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇప్పటికీ ఏడు సంవత్సరాల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పళ్ళ శరత్ కుమార్, ప్రముఖ రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మోరపల్లి తిరుపతిరెడ్డి,ఎడవల్లి జైపాల్ రెడ్డి,మాడూరి ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి,ఐతు రమేష్,పల్ల సురేష్‌తోపాటు పెద్ద ఎత్తున, భక్తులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :**
రామగుండం లోని ఓ.సి.పి – 5 లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి కార్మికుల భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

# మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో సుల్తానాబాద్ కు మహర్దశ

## - సుల్తానాబాద్ మినీ ట్యాంకు బండ్ నిర్మాణ పనులు ప్రారంభం

## - పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్లు



సుల్తానాబాద్,జూలై 14(జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుల్తానాబాద్ పెద్ద చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు దాదాపు 8 కోట్ల నిధులు మంజూరు చేయించారు. అట్టహాసంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకొని, ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభించారు. సుల్తానాబాద్ కే,తలమానికం అయినా పెద్ద గూడ కూరచెరువు, విశాలమైన వైశాల్యం కలిగి ఉంది. ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దితే సుల్తానాబాద్ ప్రజలకు,పర్యాటక కేంద్రంగా ఏర్పాటు కావడమే కాకుండా, ఉల్లాసంగా సాయంత్రం సేద తీర్చుకొని, కొంత ఉపశమనం పొందే అవకాశం ఉంటుందని దూర దృష్టితో ఆలోచించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు క్షేత్రస్థాయిలో అధికారులతో చర్చలు జరిపి, సుల్తానాబాద్ పై తనకున్నటువంటి ప్రేమ మమకారాన్ని చాటుకున్నారు. దీంతో సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలే కాకుండా వివిధ మండలాల ప్రజలు కూడా నిత్యం సుల్తానాబాద్ కు రాకపోకలు సాగిస్తుంటారు. వారు కూడా సేద తీర్చుకునే అవకాశం ఉంటుంది. గత కొన్ని సంవత్సరాల సుల్తానాబాద్ ప్రజల చిరకాల వాంఛ మినీ ట్యాంక్ బండ్తో నెరవేరునట్లు అయింది. దీంతో సుల్తానాబాద్ మున్సిపల్ అన్ని వర్గాల ప్రజలు హర్షత్ రేఖలు వ్యక్తం చేస్తున్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్ గా దాసు మంజుల రవీందర్ మంగళవారం పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్కు పలు సూచనలు చేశారు.నాణ్యత నియమాలు పాటించాలని సూచించారు. ఊర పెద్ద చెరువుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను తొలగించి చెరువు కట్టను వెడల్పు చేయనున్నారు. దీంతో హనుమాన్లపల్లి మీదుగా నారాయణపూర్ కొదురుపాక తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలకు సులభతరం అవుతుంది. అంతేకాకుండా మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయడమే కాకుండా బోటింగ్ తదితర సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు.కాగా సుల్తానాబాద్ పెద్ద ఊర చెరువు వైశాల్యం దాదాపు 300 చిల్లర ఎకరాలు ఉండగా గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాకు గురైంది. కబ్జాకు గురైన భూములను సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని హద్దులు ఏర్పాటు చేయాలని,కబ్జా నుండి చెరువు శిఖం భూములను కాపాడాలని పలువురు ప్రజలు మేధావులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.

